RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 37 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30 బుధవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## భూ భారతితో భూమి సమస్యలకు పరిష్కారం

- **వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యనాయక్..**




చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 29(నగర నిజం):భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం పై రైతులందరు అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ అన్నారు.మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన భూ భారతి పై అవగాహనా సదస్సు కార్యక్రమంలో భూ భారతిలో పొందుపర్చిన అంశాల పై మండల రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ..భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందనీ అన్నారు.ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ చట్టం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రైతులకు భూమి ఎంతో ముఖ్యమని ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు విలుందన్నారు.భూ భారతి చట్టంలో అటవీ,రెవెన్యూ,సరిహద్దు సమస్యలను జెయింట్ సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని అన్నారు. భూ రికార్డులలో తప్పులు అవి సరి చేసేందుకు అవకాశం ఉందని అన్నారు.భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకం అని వివరించారు.తహసిల్దార్ జారీచేసిన ఉత్తర్వుల పై రైతులకు న్యాయం జరగకపోతే ఆర్డీవో అధికారి సబ్ కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని,అక్కడ న్యాయం జరుగకపోతే కలెక్టడ్ ద్వారా న్యాయం పొందవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఏయంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఎరుకలి యాదయ్య,గోపాల్,మణికంఠ,శరత్,రమేష్,కృష్ణయ్య,శ్రీను,అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనలో....

- **మే 7న అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ**
- **నవపేట్ మండలంలో గోడపత్రికలను విడుదల చేసిన దళిత సంఘాల నాయకులు**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 నగర నిజం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ గోడల పోస్టర్ ను మంగళవారం నాడు నవపేట్ మండల కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు .వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మే 7న ఘనంగా ఆవిష్కరించనున్నారు. అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

- **అందరూ ఆహ్వానితులే.. దళిత సంఘాల నాయకులు**

అణగారిన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు రూపం అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమ సమాజాన్ని నిర్మించిందని, అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో మరి ఎక్కడలేని విధంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రూపొందించారు. భావితరాలకు అంబేద్కర్ ఆశలను అందించే విధంగా నిర్మాణం చేశారు. బడుగు బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత బి ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని దళిత సంఘాల నాయకులు అన్నారు. 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని మే 7న వికారాబాద్ లో ఘనంగా ఆవిష్కరించనున్న శుభ సందర్భంలో ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్దే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలి..

- **చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే. కవిత పిలుపు**
- **డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాల ప్రదానం**
- **అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన**



హైదరాబాద్ (చెంగిచెర్ల) ఏప్రిల్ 29 (నగర నిజం న్యూస్ ): ఆర్టీసీ సంస్థ అభివృద్దే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత పిలుపునిచ్చారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇందనం ఆదాచేసిన డ్రైవర్లు, బస్సులను సక్రమంగా మెయింటెనెన్స్ చేసిన మెకానిక్ లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసినప్పుడే ఆదాయం పెంచుకోగలుగుతామన్నారు. డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలను నివారించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రయాణికులను ఆదరించి వారి మన్నలను పొందడం ద్వారా ఆదాయాన్ని మరింత పెంచుకోవచ్చని సూచించారు. సమయపాలనకు పాటించి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) శేషి రెడ్డి, ఈడబ్ల్యుబి సభ్యులు పద్మావతి, వెంకటేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ థాక్రే) తెలంగాణ రాష్ట్రం నూతన కమిటీ



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్ ) రాష్ట్రంలో పార్టి బలోపేతం మే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు పనిచేయాలని శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ థాక్రే) తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ బాతరాజు సూచించారు.మంగళవారం కాచిగూడ పార్టి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాదికరుల సమావేశం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మార్గదర్శనం చే శారు.అదేవిధంగా నూతన రాష్ట్ర కోర్ కమిటీ ని ప్రకటించారు. రాష్ట్ర కోర్ కమిటీ సబ్యులుగా 1) అవినీష్ జైశ్వాల్ 2 ఆంధ్రపు సుదర్శన్ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి3 కేశవ్ గుప్త 4 పూస శ్రీనివాస్ 5 గౌట్ గణేష్. ఎన్నుకోవడం జరిగింది. ఇ కార్యక్రమంలో హైదరాబాదు నగర ఉపాధ్యక్షులు వంశీదర్ మహేష్ కుమార్ అధికార ప్రతినిధి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి . విద్యార్థి సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సామ జగన్ మోహన్ రెడ్డి వర్ధంతి



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగర నిజం న్యూస్ ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-సికింద్రాబాద్ జిల్లా, మారేడుపల్లి శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాకోసం నరహంతక నక్సలైట్ల చేతిలో అమరుడైన సామ జగన్ మోహన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్కబాలు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ 29 ఏప్రిల్ 1982 నక్సలైట్ల అరాచకం కాకతీయ విశ్వవిద్యాలయం లో కూడా పాకింది అందులో ఉన్న చాలా మంది విద్యార్థినీ విద్యార్థులను నక్సల్ వైపు తిప్పడానికి చాలా ప్రయత్నాలు జరిగాయన్నారు. ఒక రోజు జనవరి 26 నాడు జాతీయ జెండా కు బదులుగా నల్ల జెండా ఎగరవేయడం జరిగింది అక్కడే ఉన్న చాలా మంది విద్యార్థులు ప్రొఫెసర్లు ఎవరు నోరు మెదపలేదు. ఆ అరాచకం చూడలేని సామ జగన్మోహన్ రెడ్డి ముందుకు వచ్చి వాళ్లతో పోరాటం చేసి జాతీయ జెండా ఎగురవేసిన ఘనత సామా జగన్మోహన్ అన్నదే నాన్నారు. దాన్ని సహించలేని నక్సల్స్ సామా జగన్మోహన్ రెడ్డి అన్న ను చాలా రకాలుగా బెదిరింపులు చాలా ఇబందులకి గురి చేశారు సామా జగన్ మోహన్ అన్న ఆ బెదిరింపులకు బెదరకుండా ముందుకు వెళ్లి వాళ్ల పై చర్య తీసుకోవాలని కోర్టులో కేసు వేయడం జరిగింది కోర్టులో కేస్ గెలుచుకొని వస్తున్న క్రమంలో హనుమకొండ అంబేద్కర్ చౌక్ దగ్గర సామా జగన్మోహన్ రెడ్డిని కిరాతకంగా 35 కత్తి పోట్లతో చంపడం జరిగింది. నేటి విద్యార్థులు కూడా సామా జగనన్న గారిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని దేశం పట్ల చిత్తశుద్ధితో అడుగులు వేయాలని చెప్పి వారు విద్యార్థులకు సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమం లో మారేడుపల్లి టౌన్ సెక్రటరీ ప్రణయ్ కుమార్, కాలేజ్ సెక్రెటరీ చందన్ కుమార్,సుశాంత్,సాయి,నిఖిల్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ వివాద పరిష్కార పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘవాల్



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్ ), ఇండియా భారత ప్రభుత్వం న్యాయ మరియు న్యాయశాఖ గౌరవ మంత్రి శ్రీ అర్జున్ మేఘవాల్ హైదరాబాద్‌లో "ఎంఎస్ఎంఇ అభివృద్ధి చట్టం (2006) ప్రకారం ఆలస్యం అయిన చెల్లింపులపై వివాద పరిష్కారం పట్ల రెడీ రెకనర్" పుస్తకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. ఆసియా లా హౌస్ ప్రచురించిన ఈ విస్తృత మార్గదర్శిని, టీఐహెచ్‌సీఐఎల్ వ్యవస్థాపక డైరెక్టర్ డా. బి. యెర్రం రాజు మరియు క్రక్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ మిస్ హేమా జైన్ సంయుక్తంగా రచించారు.ఈ పుస్తకం, భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, ఉపాధి సృష్టికి కీలకమైన మైక్రో, స్మాల్, మిడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇలు) ఎదుర్కొంటున్న ఆలస్యం అయిన చెల్లింపుల సమస్యను పరిష్కరించేందుకు దోహదపడుతుంది. ఇలాంటి ఆలస్యం డబ్బుల ప్రవాహాన్ని అడ్డుకుంటూ, ఆపరేషనల్ సామర్థ్యాన్ని అడ్డుకుంటూ, ఎంఎస్ఎంఇల స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోంది. ప్రస్తుతం ఎంఎస్ఎంఇ సమాధాన్ పోర్టల్‌లో 20,000 పైగా కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటి మొత్తం విలువ సుమారు ?40,000 కోట్లు.పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి అర్జున్ మేఘవాల్ రచయితల కృషిని ప్రశంసించారు. ఎంఎస్ఎంఇలు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయని, వాటి దోహదాన్ని గరిష్టంగా పొందేందుకు అనుకూలమైన వాతావరణం అవసరమని ఆయన అన్నారు. మిస్ హేమా జైన్ గారి సుదీర్ఘ వ్యాపార అనుభవం, ఎంఎస్ఎంఇలకు ఆమె అందిస్తున్న మెంటరింగ్‌ను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ పుస్తకం ఎంఎస్ఎంఇలు, పాలసీ మేకర్లు మరియు పరిశ్రమ అనుబంధ భాగస్వాములకు విలువైన వనరుగా నిలవనుంది. ఆలస్యం అయిన చెల్లింపుల సమస్యను పరిష్కరించి, మరింత అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని ఏర్పరచే దిశగా ఇది తోడ్పడుతుంది.కార్యక్రమంలో హేమా జైన్ మాట్లాడుతూ, ఎంఎస్ఎంఇలు ఎకానమీకి వెన్నెముకలుగా ఉన్నప్పటికీ, ఇంకా మెరుగైన మద్దతు అవసరమని అన్నారు. వ్యాపారాన్ని సులభతరం చేయడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఎంఎస్ఎంఇల సామర్థ్యాన్ని పూర్తిగా విడుదల చేయాలంటే ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పెద్ద కంపెనీల పోటీ సామర్థ్యాన్ని పెంచడంలో కూడా ఎంఎస్ఎంఇల పాత్ర ఉందని, అవి దేశ ఆర్థిక వృద్ధిని 10% వరకు నడిపించగలవని తెలిపారు. ఎంఎస్ఎంఇల వృద్ధి మరిన్ని ఉద్యోగాలను సృష్టించే ప్రభావాన్ని కలిగిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాదెండ్ల సుధాకర్



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్ ) ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాదెండ్ల సుధాకర్ నియామితులైనారు.ఈ మేరకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐ పి సి ) జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాదెండ్ల సుధాకర్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో ఐ పి సి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పుష్పాంజలి చేతుల మీదుగా నాదెండ్ల సుధాకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఐపిసి పార్టీని మాత్ర ప్రేమతో ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తానని అలాగే పార్టీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అడ్వైజర్ చిత్ర, జాతీయ కోఆర్డినేటర్ సెల్వ రాజు,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఆకారపు పద్మిని దేవి, ఐపీసీ పార్టీ ఇన్చార్జి నంది కొండలరావు, , యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎడవల్లి సరిత పిఆర్ఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థికి వెసోస్ ట్రస్ట్ లాప్టాప్ బహూకరణ



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్ ) గుంటూరు జిల్లా నందిపాడు కు చెందిన జానా సత్యనారాయణ టైలరింగ్ చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటారు. ఆయన ఇద్దరు కొడుకులలో పెద్ద కొడుకు ప్రశాంత్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రత్యేక విషయం గా) గుంటూరు చలపతి ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. ప్రశాంత్ చదువుకు లాప్టాప్ చాలా అవసరం, కానీ లాప్టాప్ కొనుక్కునే ఆర్థిక స్థోమత అతనికి లేదు. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కు చెందిన ఎస్బిఐ విశ్రాంత అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మరియు సామాజిక సేవకులు డాక్టర్ అమ్మనబోలు పూర్ణచంద్రరావు బాపట్ల జిల్లా మార్టూరులోని అమ్మ ఆశ్రమం సందర్శించినప్పుడు సత్యనారాయణ ఇందిర దంపతులు వారికి తమ ఆర్థిక సమస్య తెలియజేసి తమ కుమారుడు ప్రశాంత్ కు లాప్టాప్ డొనేట్ చేయమని కోరారు. పర్యవసానంగాహైదరాబాద్ మధుర నగర్ శ్రీ సాయి రామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్ వద్ద ఈరోజు జరిగిన సేవా కార్యక్రమంలో డాక్టర్ పూర్ణచంద్ర రావు విద్యార్థి ప్రశాంత్ తల్లి ఇందిర కు లాప్టాప్ బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమానికి వెసోస్ ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావు, ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి విజయసింహ సుశీల దంపతులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెసోస్ ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ డాక్టర్ పూర్ణచంద్ర రావు సంఘీయుల మీద అభిమానంతో వారి సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, ముఖ్యంగా వెసోస్ ట్రస్ట్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ వంటి సేవా సంస్థలకు తమ విరాళాలను అందజేస్తూ పలు విధమైన సేవా కార్యక్రమాలకు అండగా ఉంటున్నారని, వారికి ఈ సందర్భంగా సంఘీయుల తరపున ధన్యవాదములు తెలిపారు.

# అర్హులైన అసంఘటిత కార్మికులకు లేబర్ కార్డు ఉండేలా కార్మిక చట్టంలో మార్పు

- రెడ్డిని టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాలు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు సప్పిడి భాస్కర్ గారి తో కలసి టి పి సి సి లేబర్ సెల్ మరియు తరపున వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర కార్మికుల సంక్షేమ%శీ% కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా మీ ద్వారా కార్మిక చట్టం లో మార్పు తీసుకొచ్చి భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ యజమానులకు, డెవలపర్స్, కాంట్రాక్టర్స్, బిల్డర్స్, లకు సంబంధిత శాఖ ల ద్వారా ప్రత్యేక షరతులు విధించి అర్హులైన ప్రతిఒక్క గృహ నిర్మాణ కార్మికుడికి తప్పనిసరిగా %దీూజఔ% వెల్ఫేర్ కార్డు ఉంటేనే పని కొనిసాగించాలని పేర్కొన్నారు. కార్మిక చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఉత్తర్వులు జారీ చేస్తే కార్మికులకు వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే కార్మికులకు అవగాహన కోసం సోషల్ మీడియా, టి వి, సినిమా హాల్స్ లో ప్రకటనలు, పత్రిక ప్రకటనలు కార్మిక శాఖ ద్వారా ప్రచారం చేసి అర్హులైన గృహ నిర్మాణ కార్మికులకు మరియు ఇతర రంగ కార్మికులకు భీమా పథకాలలో చేరడానికి తెలంగాణ రాష్ట్రం లో ప్రతి నియోజకవర్గం లో కార్మిక శాఖ ద్వారా ప్రత్యేక కౌంటర్లు పెట్టి కార్మికులకు లబ్ది చేయగలరని విజ్ఞప్తి చేశారు. మరియు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కార్మిక చట్టం పరిధిలోకి వచ్చు అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడికి,సంఘటిత, అసంఘిటిత కార్మికులు, వీధి వ్యాపారులకు, తప్పనిసరిగా వారిని కార్మిక భీమా పథకం లో చేరే విధంగా మార్పులు చేసి కొత్త పథకాలు అమలు చేయాలని వారు అభ్యర్థించారు

# విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం



ఖమ్మం: ఏప్రిల్ 29, ( నగర నిజ బ్యూరో ):ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతా విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని , విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగింది అన్ని వారు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసింది అన్ని బీసీ , ఎస్సీ , ఎస్టీ , ఈ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది అని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు . 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె రసూల్ కేతనబోయేన నాగయ్య సతీష్ జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# పాలేరు నియోజకవర్గంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన-



ఖమ్మం: ఏప్రిల్ 29, ( నగర నిజం బ్యూరో ):30-04-2025 బుధవారం రోజున పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రేపు ఉదయం 10:00గం"లకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కూసుమంచి మండలనికి సంబందించిన సీఎం ఆర్ ఎఫ్ మరియు కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది. కావున మార్కెట్ కమిటీ సీడీసీ ఆత్మ చైర్మన్ లు మరియు డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తుంబూరు దయాకర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు కోరినారు

# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా
- పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు
- అనాలోచితంగా ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు
- మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది
- ధరణితో వచ్చిన నష్టాన్ని.కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు







ఖమ్మం: ఏప్రిల్ 29, ( నగర నిజం బ్యూరో ):నేలకొండపల్లి : మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా. ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా. లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు ఆ నష్టాన్ని కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక. ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు రిటైర్డ్ అధికారులు సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

# మంచి నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారం శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్




శంకర్ పల్లి ఏప్రిల్ 29( నగర నిజం)నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారమని కాబట్టి వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్) పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చడానికి కీ.శే.ఎం.నర్సింహస్వామి (బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్), అలాగే కీ.శే.వడ్ల మోనాచారి (సామాజిక కర్త) పేరిట చలివేంద్రాన్ని ప్రారభించిడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను చేయాలన్నారు. వికారాబాద్ రైల్వే శాఖ ఆఫీసర్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ అన్న పేరిట, వేణేంద్రచారి నాన్న పేరిట ప్రయాణీకుల దాహాన్ని తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ రవిందర్ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ వాళ్ళు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, టీచర్ ఆర్.కళావతి, ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్, కార్తిక్ యాదవ్, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వినయ్ కుమార్ గౌడ్, ధీరజ్, శ్రీశైలం, రైల్వే సిబ్బంధి, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.పల్లి గ్రామంలో బీరప్ప పండుగకి పూర్తి బందోబస్తు కల్పిస్తాం... సీఐ నరసింహారావు

- బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌తో కలిసి ఏర్పాట్ల పరిశీలన.



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 29 నగర నిజం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో జరిగే బీరప్ప పండుగ ఏర్పాట్లను దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణతో కలిసి సిఐ నరసింహారావు పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. వాహనాల రద్దీ దృష్ట్యా అందుకు తగిన పార్కింగ్ స్థలము, ఎక్కడ రోడ్ స్టాపర్లు ఏర్పాటు చేయాలో అందుకు తీసుకోవలసిన ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు. పార్కింగ్ అనుకూలంగా ఉండే విధంగా దేవాలయం పక్కనే ఉన్నట్లు ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీరప్ప పండుగ సందర్భంగా వాహనాలు రద్దీ అధికంగా ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన బందో బస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి గౌడ్, అగ్రికల్చర్ ఏవో గోపాల్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, మరియు గ్రామస్తులు కడాల శ్రీశైలం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.పల్లి గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ సొంత ఖర్చుతో ఉచిత నీటి సరఫరా కు ట్యాంకర్ల ప్రారంభించిన మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 29 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని శేరిగూడ భద్రయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచిత నీటి సరఫరా చేస్తామని మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పండుగ సందర్భంగా గ్రామములో నీటి కొరత రాకుండా ఉండేందుకు నిరంతరంగా నీటి సరఫరాకు నాలుగు ట్యాంకర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. నీటిని వృధా చేయవద్దని అవసరమైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కడల శ్రీశైలం, కురుమ సంఘ అధ్యక్షులు ఎమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, నాయకులు ఎమ్మె నరసింహ, అంబటి నరసింహ, జే కృష్ణయ్య, బుడుగు ఆంజనేయులు, ఏమ్మె రాఘవేందర్. మహేందర్ రెడ్డి, కుమార్, ఏమ్మె పాండు, అంబటి రమేష్, ఏమ్మె కుమార్, శ్రీశైలం, బొల్లా కుమార్, ఏమ్మె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూర్ పట్టణంలో జ్యోతిరావు పూలే, డాక్టర్. బిఆర్. అంబేద్కర్ జన జాతర

- కెవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 29:భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, అణిచివేత, ఆధిపత్యంపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 30న ఉదయం 10 గంటలకు తాండూర్ పట్టణంలో జరుగు జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జన జాతర సభను నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ పిలుపు నిచ్చింది. మంగళవారం రోజు తాండూర్ పట్టణ కేంద్రంలో కేవీపీఎస్ ( కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జన జాతర సభ విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ..కులవివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే, అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు.మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి, అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం, నిరుద్యోగాన్ని పెంచడం, ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముంచుతుందని వారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత, గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు. దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. జ్యోతిరావు పూలే, డాక్టర్. బిఆర్.అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే, అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కులవివక్ష, అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు.అభ్యుదయవాదులు,సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కళాకారులచే అట పాట మాట కార్యక్రమాలు, డప్పులు, కోలాటం ఇతర సంస్కృత కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు, పుర ప్రముఖులు, కవులు, కళాకారులు, మేధావలు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల. సురేష్, సహాయ కార్యదర్శి బక్కని రాజు, నాయకులు మంతటి సురేష్, మానేప్ప సిహెచ్ .రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వశిష్ట చికిత్సకై అండగా నిలిచిన ఆర్బిఓఎల్ ఉద్యోగులు.

**• ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఒక లక్ష రూపాయలు అందచేత.**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 29: అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న 10నెలల చిన్నారి వశిష్ట చికిత్స నిమిత్తం ఆర్బిఓఎల్ సీఈఓ పిలుపుతో ఆర్బిఓఎల్ ఉద్యోగులు అందరూ మానవతా దృక్పథంతో స్పందించి తమ ఒక్కరోజు వేతనం చిన్నారి వశిష్ట చికిత్స కోసం అందించడం జరిగింది. తమ ఉద్యోగుల చూపించిన ఔదర్యాన్ని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మర్యాద రామకృష్ణ, ఉద్యోగ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెటబోలిక్ డిసార్డర్‌తో బాధపడుతున్న 7నెలల చిన్నారికి ఆర్బిఓఎల్ చేయూత

**• 50వేల రూపాయల చెక్కు అందచేసిన ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 29:7నెలల చిన్నారి ఉత్కర్ష్ మెటబోలిక్ డిసార్డర్ తో హైద్రాబాద్ లో చికిత్స నిమిత్తం సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి అండగా నిలిచారు ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి. 7 నెలల చిన్నారి ఉత్కర్ష్ చికిత్సకై రోజుకు సుమారు 30 నుండి 40వేలు ఖర్చు అవుతుండడంతో తల్లిదండ్రులకు తీవ్ర ఆర్థిక భారంతో దాతల కోసం ఎదురు చూస్తుండడముతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సహాయం చేసి, భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇంకా ఎవరైనా దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు..ఈ కార్యక్రమంలో పర్యాద రామకృష్ణ, యువ నాయకుడు లోకేష్ కుమార్, చందు, నర్సింలు తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**●కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి**

**●4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి**

**●సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్**

**●మిషన్ భగీరథ ఈఈ నరసింహ గౌడ్ కు వినతి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : మే 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్ అన్నారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె సంబంధించిన మిషన్ భగీరథ ఏఈ నరసింహ గౌడ్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, యాచారం మండల కన్వీనర్ ఎస్.చందునాయక్ మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం బరితెగించి కార్పొరేట్ మతోన్మాదులకు అనుకూలంగా పేద ప్రజలకు, కార్మికులకు వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. అనేక త్యాగాలు, రక్త తర్పణలతో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కాంటాక్ట్ కార్మికుల చట్టం 1970 తో పాటు 29 కార్మికుల చట్టాలను రద్దు చేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలని మోడీ ప్రభుత్వం తహతహలాడుతుందని అన్నారు. మరోపక్క దేశ ప్రజలు కూడబెట్టుకున్న జాతి సంపదను సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థల వాటాలను నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో బడా బాబులకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని అన్నారు. జాతీయ రహదారులు, విద్యుత్ స్టేషన్లు, రైలు, రైల్వే స్టేషన్లు, బొగ్గు గనులు, టెలికం టవర్లు, విమానాశ్రయాలు, ఒడరేవులు, ఎఫ్సిఐ గోడౌన్లు, క్రీడ మైదానాలతో సహా ప్రజా ఆస్తులన్నిటిని కార్పొరేట్లకు అమ్మేస్తుందని అన్నారు. 2025 కేంద్ర బడ్జెట్లో విద్య, వైద్యం, ఉపాధి హామీలాంటి సామాజిక సంక్షేమాలకు నిధులు తగ్గించిందని అన్నారు. నిత్యవసర వస్తువులపై అధిక పన్నులు విధిస్తూ పేదలపై బారాలు మోపిందన్నారు. వంట గ్యాసు, పెట్రోల్, డీజిల్, నూనె, పప్పులు, కూరగాయలు అని రకాల వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విడిచిందని అన్నారు. మిషన్ భగీరథ స్కీమ్ లో పనిచేస్తున్న పంపు ఆపరేటర్ లైన్మెన్, ఫిల్టర్, ఎలక్ట్రీషియన్ ట్యాంక్ క్లీనర్ తదితర కేటగిరిలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉరితాలుగా మారే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, కార్మికులకు ప్రభుత్వాన్ని మధ్య కంపెనీ కాంట్రాక్టర్ జోక్యం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని, బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పీఎఫ్,ఈఎస్ఐ బోనస్ వారంతపు సెలవు ఇవ్వాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక – ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు, ఉద్యోగ భద్రతలు కల్పించాలని కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పని బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ అధ్యక్షులు యాదయ్య, యూనియన్ రాష్ట్ర నాయకులు బాలరాజ్, యూనియన్ ఉపాధ్యక్షులు బుగ్గరాములు, యూనియన్ సహాయ కార్యదర్శి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషి చేయాలి

**• కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అభిషేక్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీలో, ఎంపీ పటేల్ గూడ, కొంగర కలాన్ గ్రామంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బాలరాజ్ అధ్యక్షతన జై భాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను, కుతంత్రాలను తిప్పికొట్టాలని కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, శేకర్ గౌడ్, మహిపాల్, కొత్తకుర్మ శివకుమార్, వెంకటేశ్వర్లు, యాదగిరి, శంకర్ గౌడ్, దాసు, అమృత సాగర్, రాజు, కృష్ణ, ఐలయ్య, ప్రశాంత్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దటి తలెత్తకుండా ఉండేందుకు కృషి

**• యాచారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**

**• ఆయా గ్రామాల్లో విస్తృత పర్యటనలు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : నీటీ ఎద్దటి తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, తాడిపర్తి, కురుమిద్ద, తదితర గ్రామాల్లో ఆయన మిషన్ అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామంలో నీటి సమస్య, తదితర అంశాలపై ఆరా తీశారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పాడైపోయిన బోరు బావులకు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీళ్లను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా సహకరించాలన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ వెంట ఆర్ డబ్ల్యూఎస్ డీఈఈ రాజు, ఏఈ సుభాష్, కార్తీక్, కార్యదర్శులు తదితరులున్నారు.

# ' ఘనంగా బెల్లి లలిత జయంతి వేడుకలు '



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : మంచాల మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు కసరమోని రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బెల్లి లలిత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె యొక్క చిత్రపటానికి యాదవ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని తన భుజానికి ఎత్తుకొని ఆంధ్ర ఆధిపత్యాన్ని ఎదిరించి తాగడానికి నీళ్ళు లేవని గొంతు ఎత్తి తన గళాన్ని వినిపించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించిందన్నారు. ఊరూరా తిరుగుతూ ఉద్యమాన్ని రగిలించిన గొప్ప పోరాట యోధురాలు బెల్లి లలిత అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జి ఐలయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, యాదయ్య యాదవ్, ఐలేష్ యాదవ్, మల్లేశ్ యాదవ్, ఆవుల ప్రశాంత్ యాదవ్, సత్యం యాదవ్, శివ యాదవ్, మధు యాదవ్, చరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కొరవడుతున్న నిఘా....

## వలస వాసులతో నిండిపోతున్న శంషాబాద్





**• ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న కాలనీలు**

**• దేశ,విదేశాల నుండి వచ్చి శంషాబాద్ లో తిష్ట వేస్తున్న జనం**

**• ప్లాట్లు కొనుగోలు చేసి ఇంటి నెంబర్ల ఆధారంగా స్థానికులుగా చలామణి అవుతున్న వైనం**

**• కాశ్మీర్ ఉగ్రవాదుల ఘాతుకం నేపథ్యంలో శంషాబాద్ లో కాలనీలను జల్లెడ పట్టాలంటున్న స్థానికులు**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి): వలస వాసులకు కేంద్రంగా మారుతున్న శంషాబాద్ లో పోలీసుల నిఘా కొరవడుతుందా....? పోలీసుల తనిఖీలు తగ్గడంతో దేశ విదేశాల నుండి శంషాబాద్ లో తిష్ట వేస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందా....? అంటే అవుననే సమాధానం వస్తోంది. సందు సందుకో కొత్త కాలనీలు వెలుస్తుండడం.... వెలుస్తున్న కాలనీల్లో ఇతర రాష్ట్రాలతో పాటు, ఇతర దేశాల నుండి వలస వచ్చి స్థిరపడుతున్న వారి సంఖ్య రెట్టింపు అవుతుండడంతో అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘాతుకం నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లోని ప్రజల్లో ఇప్పుడు ఈ సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద 2008 లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటయ్యాక జీవనోపాధి పేరుతో శంషాబాద్ ప్రాంతానికి వలస వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ రెట్టింపు అవుతోంది. గడిచిన 15 ఏళ్లలో శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల్లో జనాభా సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇందులో వలసవాదులే అధికం. ఉపాధి వేటలో వేలాదిమంది వలస వస్తుండడంతో శంషాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లో కొత్త కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. వీటిలో ఒక వర్గానికి చెందినవి ప్రత్యేకించి కాలనీలు ఏర్పడ్డాయి. కొత్తగా పుట్టుకొచ్చిన కాలనీల్లో నివసిస్తున్న వారు 30 శాతం మంది స్థానికులు కాగా.... మిగతా వారంతా ఇతర ప్రాంతాలు,ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిరపడ్డ వారు కావడం గమనార్హం. మరికొందరైతే శివారు ప్రాంతాల్లో ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. వీరంతా ఎవరు....ఎక్కడి నుండి వచ్చారు... వీరి మూలాలు ఏమిటి అన్నది తేలాల్సి ఉంది. ఇతర ప్రాంతాల నుండి వచ్చి స్థిరపడుతున్న వారు చాలామంది ఇంటి నెంబర్ల ఆధారంగా స్థానికులుగా ఓటర్ కార్డు,ఆధార్ కార్డులు నమోదు చేసుకుంటున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త కొత్త కాలనీలు వెలుస్తున్న తరుణంలో వెంచర్లలో వీరికి ప్లాట్లు విక్రయిస్తూ కొందరు, ఇంటి నెంబర్లు కేటాయించడంలో మరికొందరు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓట్ల కోసం నాయకులు వలస పక్షులను మచ్చిక చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో తరచూ పోలీసులు రాత్రి వేళల్లో కార్డెన్ సెర్చ్ ద్వారా అనుమానితులను జల్లెడ పట్టేవారు. అయితే ఇటీవలి కాలంలో పోలీసుల తనిఖీలు కాస్త మందగించడంతో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిరపడుతున్న వారు ఎవరూ, ఏమిటి అన్నది అంతు చిక్కడం లేదు. అయితే కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘాతకం నేపథ్యంలో కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దేశంలో అక్రమంగా తిష్ట వేసిన పాకిస్తానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా అలజడి మొదలైంది.ఈ నేపథ్యంలో శంషాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లో కొత్త కొత్త కాలనీలో స్థిరపడ్డ వారిపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో ఐసిఏఆర్ కీలక సమీక్షా సమావేశం

## వ్యవసాయ పరిశోధన, నవీన ఆవిష్కరణలే వ్యవసాయ రంగానికి పునాది– మంత్రి శివరాజ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న అభివృద్ధి శ్రేణిలో చివరి వరుసలో ఉన్న రైతు అభివృద్ధే ప్రాధాన్యమని, వ్యవసాయ పరిశోధన, ఆవిష్కరణలు బలోపేతం కావాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీ ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని బోర్డు గదిలో భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్) ఉపమహానిరకులతో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శివరాజ్ సింగ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యమైన పంటలైన గోధుమ, బియ్యం, దాళాలు, నూనె గింజలు, పత్తి, మొలకెత్తే ధాన్యాల దిగుబడులు పెంచేలా శాస్త్రీయ దృక్పథంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా పంటల కోసం మంచి విత్తనాల అభివృద్ధిపై ఐసిఏఆర్ మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా సోయాబీన్ సాగు కోసం రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

### చిన్న రైతులకు శాస్త్రీయ ఆవిష్కరణల ప్రయోజనం చేరాలి

విత్తన కేంద్రాలు దేశవ్యాప్తంగా సమర్థవంతంగా పనిచేయాలని, అభివృద్ధి చేసిన కొత్త విత్తన రకాలు చిన్న రైతుల వరకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి పరీక్షలు రైతు పొలాల్లోనే నిర్వహించేలా యంత్రాలు అందుబాటులోకి తేవాలని, ఎరువులు, పురుగుమందుల వినియోగంపై రైతులకు సరైన అవగాహన కల్పించాలని చెప్పారు.

### కృషివిజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం

కృషివిజ్ఞాన కేంద్రాలు (కేవీకేలు) వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను రైతుల వరకూ తీసుకెళ్లే ప్రధాన వేదికలని, వాటి పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కేవీకేలో ప్రకృతి వ్యవసాయ బ్లాక్‌ను ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వివరించారు. మహిళలు, యువతను వ్యవసాయ విస్తరణలో భాగస్వాములుగా చేయాలని సూచించారు.

### భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

ఈ సమావేశంలో పంటల విభాగం, సహజ వనరుల నిర్వహణ విభాగం, వ్యవసాయ విస్తరణ విభాగాల నుంచి భవిష్యత్ కార్యాచరణపై ప్రస్తావనలు వచ్చాయి. తదనుగుణంగా జర్మ్‌ప్లాజం సంరక్షణ కోసం జీన్ బ్యాంకుల విస్తరణ, దాళాల విషయంలో ఆత్మనిర్భరత సాధించేందుకు చర్యలు, పత్తి దిగుబడుల పెంపుకోసం ప్రత్యేక మిషన్ తదితర అంశాలపై చర్చించారని తెలిపారు. ఈ సమావేశానికి ఐసిఏఆర్ డాక్టర్ ఎం.ఎల్ జాట్, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

